## అంగరంగ వైభవంగా శ్రీ కొల్లాపురమ్మ తల్లి దసరా శరన్నవరాత్రి వేడుకలు



**ధర్మవరం అక్టోబర్ 10 మనంన్యూస్ :** బత్తలపల్లి మండలంలోని అనంత సాగరం గ్రామంలో శ్రీ కొల్లా పూరమ్మ దేవి ఆలయంలో దసరా శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎనిమిదవ రోజున అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో భక్తాదులకుఅమ్మవారుదర్శన మిచ్చారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, భజన కార్యక్రమాలు జరిగాయి. అనంత సాగరం గ్రామంలో శ్రీ కొల్లాపూ రమ్మ ఆలయం2018 సంవత్సరం నందు ఆలయంలో అమ్మవారిని ప్రతిష్టించడం జరిగింది. ప్రతి సంవత్సరం దసరా పండగ సందర్భంగా అమ్మవారిని ఆలయ పూజారి దేవరకొండ రామ లింగయ్య,

మిగతా 2లో


# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

శుక్రవారం - 11 - అక్టోబర్ - 2024 : పేజీలు 8


# ప్రతి ఒక్క వర్షపు బొట్టుని నిల్వ చేసుకునేట్టు చూడాలి



✦ జల వనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శంభునాథ్ గుప్తా
✦ రూఫ్ టాప్ వాటర్ హార్వేస్టింగ్ పనుల్లో అనంత ముందంజ
✦ జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, అక్టోబరు 10 మనంన్యూస్ ప్రతినిధి :** ప్రతి ఒక్క వర్షపు బొట్టుని నిల్వ చేసుకునేట్టు చూడాలని రాష్ట్ర జల వనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శంభునాథ్ గుప్తా తెలిపారు. గురువారం న్యూఢిల్లీ నుండి ఎనిమిది రాష్ట్రాల జిల్లా కలెక్టర్లతో భారత ప్రభుత్వ జలశక్తి జలవనరుల శాఖ, జాతీయ నీటి మిషన్ అడిషనల్ సెక్రెటరీ, మిషన్ డైరెక్టర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జల్ శక్తి అభియాన్‌తో పాటు జై సంచయ్, జన్ భగీదారి అమలు చేయాలని

మిగతా 2లో

# నూతన ఆర్టిసి బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే కాలవ



పట్టణంలోని ఆర్టీసీ డిపో నందు నూతన బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హాజరయ్యారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆర్టీసీ అధికారులు తో కలిసి కొత్తగా రెండు బస్సులను ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాయదుర్గం ఆర్టీసీ డిపో నుండి వివిధ ప్రాంతాలకు ప్రయాణికులను చేరవేసే ఆర్టీసీ బస్సుల స్థానంలో కొత్త బస్సులను సాధ్యమైనంత ఎక్కువ ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులలో 5 కొత్త బస్సులను రాయదుర్గం నుండి వివిధ ప్రాంతాలకు ప్రారంభం చేసుకున్నామని గుర్తు చేశారు.

✦ రద్దీకి అనుగుణంగా ఎక్కువ బస్సులను ఈ ప్రాంతానికి తీసుకొస్తాం
✦ మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పిస్తాం
✦ ఆంధ్ర,కర్ణాటకలోని జిల్లా, తాలూకా కేంద్రాలకు నిత్యం బస్సు సౌకర్యంకు ప్రయత్నం
✦ ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ సేవలు మరింత విస్తృతం చేస్తాం

**రాయదుర్గం అక్టోబర్ 10 మనంన్యూస్ :** నేడు రాయదుర్గం నుండి బళ్లారి మధ్యలో తిరగడానికి మరో రెండు కొత్త బస్సులను నేడు ప్రారంభించామన్నారు. త్వరలో సుదూర ప్రాంతాలకు పోయే మరో హైటెక్ బస్సులను, అలాగే ఎక్స్ప్రెస్ సర్వీస్ బస్సులను త్వరలో రాబోతున్నాయి.ఇదే కాకుండా అదనంగా మరిన్ని బస్సులను రాయదుర్గం ఆర్టీసీ డిపోకు తీసుకు రావడానికి ప్రయత్నం చేస్తున్నాం. గతంలో

మిగతా 2లో




# పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు విజయవంతంగా నిర్వహించాలి



✦ జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్

**పుట్టపర్తి అక్టోబర్ 10 మనం న్యూస్ :** ఈనెల 14 నుండి 20 వరకు జిల్లాలో పండుగ వాతావరణంలో పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని కోర్టు హాల్ నందు ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డ్వామా పిడి, డిపిఓ, పంచాయతీ రాజ్,

మిగతా 2లో

## చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి



✦ జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు
✦ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, అక్టోబర్ 10 మనంన్యూస్ :** చెడుపై మంచి, దుష్ట శక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి పండుగయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. జగన్మాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్కరి కుటుంబానికి విజయాలు చేకూరాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసారు.

# రిజిస్ట్రేషన్, అనుసంధాన శాఖలు, భూమికి సంబంధించిన మార్కెట్ విలువ రివిజన్‌పై సంయుక్త తనిఖీలు నిర్వహించాలి



జె.సి.శివ్ నారాయణ్ శర్మ

**అనంతపురం, అక్టోబర్ 10 మనంన్యూస్ ప్రతినిధి :** రిజిస్ట్రేషన్, అనుసంధాన శాఖలు, భూమికి సంబంధించిన మార్కెట్ విలువ రివిజన్ పై సంయుక్తంగా తనిఖీలు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. గురువారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ల్యాండ్ మార్కెట్ వేల్యూ రివిజన్ పై వివిధ శాఖల అధికారులతో జె.సి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సైంటిఫిక్‌గా భూమికి సంబంధించిన మార్కెట్ వేల్యూ రివిజన్ చేయాలన్నారు. మార్కెట్ విలువ ప్రతి పాదనలపై క్షేత్రస్థాయిలో రిజిస్ట్రేషన్ శాఖ, అనుసంధాన శాఖలు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. సమావేశంలోజిల్లా రిజిస్ట్రార్ భార్గవ్, ఆర్డీఓ వసంతబాబు, హార్టికల్చర్ డిడి నరసింహారావు, జడ్పీ సీఈవో వెంకట సుబ్బయ్య, సర్వే ఏడి రూప్ల నాయక్, మున్సిపల్ అధికారులు, తహసీల్దార్ లు, సబ్ రిజిస్టర్లు, వివిధశాఖలఅధికారులు పాల్గొన్నారు.



# లక్ష్మంపల్లిలో పేరులేని ప్రభుత్వ కార్యాలయం

**శెట్టూరు అక్టోబర్10 మనంన్యూస్ :** గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిగ్రామంలో గ్రామ సచివాలయాలనుఏర్పాటు చేసి అందులో ప్రభుత్వ అధికారులను నిర్వహించిఎప్పటికప్పుడు గ్రామ ప్రజలసమస్యలు పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తురంగులు తిద్దిననూతన ప్రభుత్వ భవనాలు వాటిపై ప్రజలు గుర్తించేలా కార్యాలయాల పేర్లను ప్రజల కంటికి కనిపించేలాపెద్ద పెద్ద అక్షరాలతో



✦ ఉన్నతాధికారులపర్యవేక్షణ లోపం
✦ సచివాలయమాలేక ప్రయివేటు భవనమాసం దిగ్గంలో ఆ గ్రామప్రజలు

మిగతా 2లో

# అంగరంగ వైభవంగా శ్రీ కొల్లాపురమ్మ తల్లి దసరా శరన్నవరాత్రి వేడుకలు

గ్రామ పెద్దల ఆధ్వర్యంలో దసరా పండగ తొమ్మిది రోజులు అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించడం జరుగుతుందని, అదేవిధంగా పండగ చివర రోజు అమ్మవారిని పల్లకిలో పురవీధుల గుండా ఊరేగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించడం జరిగింది.

# లక్ష్మంపల్లిలో పేరులేని ప్రభుత్వ కార్యాలయం

వ్రాయించి ప్రజలకుఎటువంటి ఇబ్బందులు లేకుండా కార్యాలయం పేరును ప్రదర్శించి ప్రజలకుగ్రామ సచివాలయం సమస్యల పరిష్కార వేదికగా ప్రభుత్వం గ్రామాలలో ఏర్పాటు చేసింది.అయితే మండల పరిధిలో గల లక్ష్మంపల్లిగ్రామంలో ఉన్న గ్రామ సచివాలయానికి ఆ కార్యాలయం పై పేరులేకపోవడంశోచనియ్యం అని ఆ గ్రామ ప్రజలు గురువారం "మనం" విలేకరితో ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలకు అనేకమైన గ్రాంటులను మంజూరుచేసి ప్రభుత్వ భవనాలను మెరుపులతో రంగులు వేయించి ఎంతో చక్కగా భవనాలు ఉండాలని కృషి చేస్తోంది.మరి ఈ గ్రామంలో ఉన్న ప్రభుత్వ భవనానికి ఎందుకు పేరు లేకుండా చేశారో.. వాటిపై పర్యవేక్షణ చేయాల్సిన ఉన్నతాధికారులు ఎక్కడ నిద్రమత్తులో తూగుతున్నారో తెలీదంటూ ఆ గ్రామప్రజలు వాపోయారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వ భవనంపై పేరును వ్రాయించి ప్రజలకుఇబ్బంది లేకుండా చూడాలని ఆ గ్రామ ప్రజలు కోరారు.

# నూతన ఆర్టిసి బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే కాలవ

రాయ దుర్గం నుండి కర్నూలుకు రెండు బస్సు సర్వీసులు ఉండేవి వయా బళ్ళారి ఎందుకు కర్ణాటక ప్రభుత్వ అధికారులు కౌంటర్ సిగ్నేచర్ చేయని కారణంగా అవి ఆగిపోయాయి అన్నారు. వాటిని అనంతపురం మీదుగా నడపడానికి ఉన్నత అధికారులతో చర్చిస్తాం, అదే రకంగా మరిన్ని పల్లె వెలుగు బస్సులను తీసుకువచ్చి బళ్లారి, రాయదుర్గం, ఉరవకొండ బస్సు సర్వీసులు నడిచే విధంగా ప్రయత్నం ప్రయత్నం చేస్తున్నాం. త్వరలో మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. కాబట్టి ఆ రద్దీకి అనుగుణంగా ఎక్కువ బస్సులను ఈ ప్రాంతానికి తీసుకొస్తాం, ఎందుకంటే మారుమూల ప్రాంతం, కర్ణాటక సరిహద్దుల్లో ఉండే ప్రాంతం కర్ణాటకలోని వివిధ జిల్లాలకు, తాలూకా కేంద్రాలకు నిత్యం ప్రయాణికుల సౌకర్యం అదనంగా మరిన్ని బస్సులను తీసుకొచ్చి ఆర్టీసీ సేవలను మరింత విస్తృతం చేస్తామని ఎమ్మెల్యే మీడియాకు తెలిపారు.

# మోటార్ సైకిల్ ఢీకొనడంతో వ్యక్తికి తీవ్ర గాయాలు



**డి హిరేహాల్ అక్టోబర్ 10 మనంన్యూస్ :** మండల పరిధిలోని సోమలాపురం రైల్వే స్టేషన్ వద్ద కర్ణాటక రాష్ట్రం టిప్పర్ డ్రైవర్ సజ్జన్ అనే వ్యక్తి (వయసు 35 సంవత్సరాలు) నడుచుకుంటూ వెళుతుండగా హడిగిలి గ్రామానికిచెందిన పార్టీ స్ అనే వ్యక్తి మోటార్ సైకిల్ లిస్ట్ బైక్ తో ఢీకొనడంతో వ్యక్తి తీవ్ర గాయాలతో రక్తస్రావం కావడంతో మెరుగైన చికిత్స నిమిత్తం బళ్లారి ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు.

# 39వ డివిజన్ లో టిడిపి సభ్యత్వ నమోదు



**అనంతపురం, అక్టోబర్ 10 మనంన్యూస్ :** నగరంలోని 39వ డివిజన్‌లో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించినట్లు ఆ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు చేపల హరి తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం తోనే సాధ్యమని అన్ని వర్గాల ప్రజలు భావించి పెద్ద ఎత్తున టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరయ్యారన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మైనార్టీ నాయకులు ఫిరోజ్, డివిజన్ నాయకులు రామాంజనేయులు, సురేష్ బాబు, కరీం బాషా, జమీర్, మధుసూదన్ నాయుడు, తెలుగు మహిళా ఉమా పాల్గొన్నారు.

# పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు విజయవంతంగా నిర్వహించాలి

గ్రామీణ నీటి సరఫరా, ఎంపీడీ ఓలు, పంచాయతీ సెక్రటరీలు, ఏపీఓలు,పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖల ఇంజనీరింగ్ అధికారుల తో జిల్లాలో ఈ నెల 14 నుండి 20 తేది వరకు నిర్వహించే పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 14 నుండి 20 వరకు జిల్లాలో గ్రామ స్థాయిలో నిర్వహించే పల్లె పండగ పంచాయతీ వారోత్సవాలు సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకొని జిల్లా లో విజయవంతంగా నిర్వహించాలని,ప్రతి పంచాయతీ పరిధిలో ఈ సంవత్సరములో చేసే అభివృద్ధి పనులకు సంబంధించి ఆ గ్రామం లో బోర్డు ఏర్పాటు చేయాలని సంబందించిన అధికారులను ఆదేశించారు. గ్రామీణ నీటి సరఫరా,పంచాయతీ రాజ్ శాఖల ద్వారా గ్రామస్థాయిలో వందకు వంద శాతం పనులు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పంచాయతి సెక్రటరీలు ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనులను పూర్తిచేయాలని, పంచాయతీ సెక్రటరీలు రెండు రోజులు ముందుగానే గ్రామ స్థాయిలో నిర్వహించే పల్లె పండుగ- పంచాయతీ వారోత్సవాల నిర్వహణకు సంబంధించి దండోరా వేయించాలన్నారు. భూమి పూజ చేసే వాటికి సంబంధించి పంచాయతీల్లో ప్రచారం చేయాలని, పంచాయతీ పరిధిలో చేసే అభివృద్ధి కార్యక్రమాలు, భూ పూజ వంటి కార్యక్రమాల పూర్తి వివరాలను ప్రజా ప్రతినిధులకు ముందుగానే తెలియజేయాలని పంచాయతీ సెక్రెటరీలకు సూచించారు. పంచాయతీరాజ్, నీటి సరఫరా శాఖల ద్వారా పంచాయతీ పథదిలో మంజూరు చేసిన పనులను గ్రామ గ్రౌండింగ్ కు సంబంధించి పంచాయతి సెక్రటరీలు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పంచాయతీ పరిధిలో ఎక్కడెక్కడ ఏఏ పనులు చేసే వాటికి సంబంధించి ఎప్పుడు పూర్తి చేస్తారన్న పూర్తి వివరాలను గ్రామ సభలో ప్రజలకు తెలియజేసే విధంగా బోర్డు ఏర్పాటు చేయాలన్నారు.ఎస్సీఎస్టీగ్రామాలలో సిసి రోడ్లు,శ్మశాన వాటికల గుర్తించిన వాటికి జిల్లా కలెక్టర్ నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.436 గ్రామపంచా యతీలలో, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో 32 మండలాలలో 1152 పనులకు 78 కోట్ల రూపాయలు ఖర్చు చేయుచున్నామని,డిపిఓఆధ్వర్యంలోకొన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మంజూరైన పనుల జాబితాను మండలాలకు తెలియజేయడం జరగాలిమండలాల వారీగా గ్రౌండింగ్ (భూమి పూజ) కోసం పంచాయతీలు వారీగా తేదీల వారీగా రోడ్ మ్యాప్ షెడ్యూల్‌ను సిద్ధం చేయాలి. భూమి పూజ కోసం ప్రతిపాదించబడిన మంజూరు చేయబడిన పనులు/పనులఅప్‌లోడ్‌చేయడం గ్రామపంచాయతీ కార్యదర్శుల ద్వారా పిఆర్ వన్ యాప్లోఅప్‌లోడ్ చేయబడుతుంది. ఈ కార్యక్ర మంలో డిపిఓ సమత, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పీ డీ విజయేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క వర్షపు బొట్టుని నిల్వ చేసుకునేట్టు చూడాలి

కలెక్టర్లకు సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జల్ శక్తి అభియాన్‌తో పాటు జై సంచయ్ జన్ భగీదారి అమలు చేసేందుకు పూర్తి స్థాయిలో సంసిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. జల శక్తి మిషన్‌కు సంబంధించిన పనులపై సంబంధిత శాఖలోపాటు ఫారెస్ట్, వాటర్ షెడ్, హార్టికల్చర్, మున్సిపాలిటీ, ఆర్డబ్ల్యూఎస్,తదితర శాఖల అధికారులు సమీక్షలో పాల్గొన్నారు. స్వచ్ఛతమే జన్ భాగీదారీ అంశంలో అనంతపురం జిల్లాకు రాష్ట్రస్థాయి అవార్డు దక్కిందని అడిషనల్ సెక్రెటరీ, మిషన్ డైరెక్టర్ కు కలెక్టర్ తెలియజేశారు. కరువు పీడిత జిల్లా కాబట్టి తమ జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరానికి 7 లక్షల మొక్కలు నాటడం జరిగిందన్నారు.రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్లో రాష్ట్రంలోనే 175 పనులు చేపట్టి జిల్లా ప్రథమ స్థాయిలో నిలిచిందన్నారు. అమృత్ సరోవర్ 75 పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు. ఉపాధి హామీ పనుల లో భాగంగా జిల్లాలో దేవాలయాల దగ్గరున్న కోనేరులలో పూడికతీత, పునరుద్ధరణ పనులను, చెక్ డ్యామ్,రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్,జలాశయ రీఛార్జ్, బోర్‌వెల్ రీఛార్జ్ మొదలైన వాటి ద్వారా నీటి రీఛార్జిను మెరుగు పరచడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. పారిశ్రామిక సంస్థలు, పౌర సంస్థలు, నీటి రంగ ఔత్సాహికులు మొదలైన వాటి నుండి సమిష్టిగా పనిచేస్తున్నారన్నారు. రాష్ట్ర జలవనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శంభునాథ్ గుప్తా మాట్లాడుతూ ప్రతి ఒక్క వర్షపు బొట్టుని నిల్వచేసుకునేట్టుచేసిదానినిసద్వినియోగంచేసుకునేవిధంగాచూడా లన్నారు. ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకునే విధంగా చూడాల న్నారు. జలాలు పెంచేవిధంగాచూడాలన్నారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి దానిని సంరక్షించే విధంగా చూడాలన్నారు. జిల్లాలో నీటి అవసరాలు, నిల్వలు, విని యోగం, తదితరవిషయాలపైప్రజలకుపెద్దఎత్తునఅవగాహనకార్యక్రమాలు నిర్వహించాలన్నారు.డీఎఫ్ఓవినీత్‌కుమార్,ఎస్.ఇశ్రీరామ్,డ్వామాపి. డి. సలీంభాష, కార్యాలయం సూపరింటెండెంట్ శైలజ,ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు

# ఉపాధి కూలీ కుటుంబాన్ని ఆదుకోండి

సిఐటియు నాయకులు



**పుట్టపర్తి అక్టోబర్ 10 మనంన్యూస్ :** ఎన్ పి కుంట మండలం గౌకనపల్లి ఉపాధి కూలీ కుటుం బాన్ని ఆదుకోవాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. గ్రామానికి చెందిన షేక్ మస్తాన్ బి,ఉపాధి పని చేస్తూ పని ప్రదేశంలోనే ప్రాణాలు వదిలారని, అతని కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఉపాధి హామీ పథకం సంచాలకులు పీ డి విజయేంద్ర ప్రసాద్ కు జిల్లా నీటి యాజమాన్య సంస్థ కార్యాలయంలో గురు వారంవినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న మాట్లాడుతూ షేక్ మస్తాన్ బి ఉపాధి పని చేస్తూ పనిలో పని ప్రదేశంలో ఉన్నట్టుండి క్రింద పడిపోయిందనీ అక్కడ ఉన్న తోటి కూలీలు, గ్రామస్తులు హుటా హుటిన కదిరి ఏరియా ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించాలని తెలిపారు. ఈ పరిస్థితుల్లో మస్తాన్ బి కుటుంబాన్ని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిబంధనల మేరకు ఆదుకోవాలని, అందుకు అను గుణంగా తక్షణ సహాయం కింద 50 వేల రూపాయలు ,ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు 25 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందజేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ వ్రాత పూర్వకంగా డిమాండ్ చేశారు. అదే విధంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ ఎస్ వెంకటేష్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించి నిర్మాణ కార్మికులుగా నమోదు కార్యక్రమం చేపట్టి తద్వారా వచ్చే జీవిత బీమా, సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో చనిపోతున్న ఉపాధి కూలీలను అనాథ శవాలుగా గుర్తిస్తున్నారనీ కరువు జిల్లాగా పేరుగాంచిన ఈ ప్రాంతంలో ఉపాధి హామీ కూలీలకు, భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్ వెంకటేష్ ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం పెద్దన్న ,కోశాధికారి సాకేవెంకటేశులు , నాయకులు రమా దేవి,ఆఫీస్ బేరర్ కార్యదర్శి సిద్దు, తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణంగా జీవించాలంటే మానసికంగా ఉద్యమించాలి

- ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవంలో డాక్టర్ నారాయణస్వామి



**బుక్కరాయసముద్రం అక్టోబర్ 10 ,మనంన్యూస్ :** అన్ని వర్గాల ప్రజలు చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలంటే మానసికంగా ఉద్యమం చాల్సిన అవసరం ఉందని జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ నారాయణస్వామి తన అభిప్రాయం వ్యక్తం చేశారు. గురువారం కొర్రపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల రోటరీ పురం గ్రామం నందు మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మానసిక ఆరోగ్యం పై జిల్లా గ్రామ ప్రజలకు మానసిక అనారోగ్యం లక్షణాలు వాటి నుండి ఎలా విముక్తి పొందాలి అన్నది స్పష్టంగా వివరించారు. ప్రజలందరూ భయం,ఆందోళన, కుటుంబ కలహాలు,ఆర్థిక ఇబ్బందులూ మొదలైన వాటి నుండి అధిగమించాలని, మానసికంగా ఉద్యమించాలని, చిన్న వయసులో పిల్లలకు మొబైల్ వినియోగము వలన కలిగే దుష్పరిణా మాలు గురించి తెలియపరిచడం జరిగినది.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నజియా, ఏఎన్ఎం లక్ష్మీదేవి, ఎంపీహెచ్ఏ రాజేంద్రప్రసాద్, రోటరీ పురం ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెనుగొండలో మాజీమంత్రి ఉషాశ్రీ చరణ్‌కు ఎదురుగాలి

– సోమందేపల్లి మండలంలో 90 శాతం ప్రజా ప్రతినిధులు శంకర్ నారాయణ వైపు – అరకొర పర్యటనలతో కేడర్ బేజారు

– వచ్చే నాలుగేళ్లలో మార్పు తద్యం అంటున్న శ్రేణులు – ప్రత్తికుంటపల్లి సభకు పలువురు ప్రజా ప్రతినిధుల డుమ్మా

**సోమందేపల్లి టౌన్ అక్టోబర్10 మనంన్యూస్ :** పెనుగొండ నియోజకవర్గంలో వైసీపీ మాజీమంత్రి ఉషశ్రీ చరణ్ కు ఎదురుగా తప్పడం లేదు. దశాబ్ద కాలం పైగా నియోజకవర్గంలో వైసిపి మాజీమంత్రి శంకర్ నారాయణ చిన్న కార్యకర్తలతో సహా వేలునుకుని పాతుకు పోయారు. ఈ నేపథ్యంలో 2024 ఎన్నికలలో శంకర్ నారాయణ ను కాదనుకొని, కళ్యాణదుర్గం నుండి వచ్చిన ఉషశ్రీ చరణ్ ను పెనుగొండ అభ్యర్థిగా వైసీపీ నిలవడం, చరిత్రలో లేని విధంగా గోరాతి ఘోరంగా సుమారు 34 వేల మెజారిటీతో ఓడపోవడం అం దరికీ తెలిసిన విషయమే. అయితే ఈ నేపథ్యంలో రాష్ట్ర వైసీపీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శ్రీ సత్యసాయి జిల్లా వైసీపీ అధ్యక్షురాలిగా ఉషశ్రీని నియమించడంతోపాటు పెనుగొండ ఇన్చార్జిగా నియమించారు. ఒక సామాజిక వర్గం తప్ప ఆమె వెంట ఎవరు రావడం లేదు.ముఖ్యంగా బీసీలు మైనార్టీలు పార్టీకి దూరమ య్యారు. ఈ నేపథ్యంలో గత దశాబ్ద కాలంగా పార్టీని అంట పెట్టుకుని పెనుగొండ సర్వస్వంగా భావించి వైసీపీ పార్టీకి పునాదులు బలంగా వేయి ంచి పార్టీ నడిపించిన శంకర్ నారాయణ కనుమరుగు కావడంతో పార్టీ శ్రేణులు డీలపడ్డాయి. వివిధ సందర్భాలలో శంకర్ నారాయణ పెనుగొండ పై మక్కువతో పార్టీని బలోపేతం చేయాలని పార్టీ కార్యకర్తలను పరామర్శిస్తూ తాను ఉన్న అన్న భరోసాను వారికి కలిపిస్తూ ముందుకు సాగుతున్న తీరు అందర్నీ ఆకట్టుకుంటుంది. ఒకానొక ప్రత్యేక సందర్భానుసారంగా ఒక సామాజిక వర్గానికి



పెద్ద పీట వేస్తూ మాజీమంత్రి ఉషాశ్రీ చరణ్ ముందుకు పోవడంతో మిగతా సామాజికవర్గాలు ఆమెకు దూరమయ్యాయి. పెనుగొండ అంటే టిడిపికి కంచుకోట. ఈ కంచుకోట బద్దలు కొట్టాలంటే అన్ని సామాజిక వర్గాల సహకారం అవసరం. ఇంతటి బలీయమైన టిడిపిని నిలువరించాలంటే ఐకమత్యం అవసరం. ఇప్పటికైనా వైసీపీ శ్రేణులు నియోజకవర్గంతో పాటు సోమందేపల్లి మండలంలో అన్ని వర్గాలను కలుపుకోవాలన్నది అందరి ఆకాంక్ష. గురువారం పత్తికుంట పల్లిలో జరిగిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో మండలంలోని ఎందరు సర్పంచులు పాల్గొన్నారు, ఎంపీటీసీలు ఎంత మంది హాజర య్యారు, ఎంపీపీ, జెడ్పిటిసిలు హాజరయ్యా రా అన్నది ఆత్మ పరిశీలన చేసుకోవడం ఎంతైనా అవసరం. ఏది ఏమైనా భవిష్యత్తులో పార్టీ మనుగడ బాగు పడాలంటే క్షేత్రస్థాయిలోఆత్మపరిశీలన చేసుకుని అందర్నీ కలుపుకొని పోతే ఉనికి సాధ్యపడుతుందితప్ప ఏ కొద్దిమందో కలిస్తే అవి తాటాకు చప్పుల్లమాదిరిగా చెవికి వినసొంపుగా ఉంటాయి తప్ప పార్టీ మన గడకు ఎంత మాత్రం పనికిరావని ఎంత త్వరగా గ్రహిస్తే పార్టీకి అంతా మేలు జరుగుతుంది.

# దివ్యాంగులకు చేయూతనివ్వాలి

ఏ.డి.అబ్దుల్ రసూల్ – దివ్యాంగుడికి త్రిచక్ర వాహనం అందజేత



**అనంతపురం,అక్టోబర్10 మనంన్యూస్ ప్రతినిధి :** దివ్యాంగులు స్వశక్తితో సమాజంలో ముందుకు సాగేలా వారికి చేయూత నివ్వాలని వృద్ధులు, వికలాంగులు, హిజ్రాల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ యస్.అబ్దుల్ రసూల్ పిలుపునిచ్చారు.ఎన్.కే.సీసేవాసమితి ఆధ్వర్యంలో గురువారం జిల్లా వికలాంగులు, హిజ్రాల సంక్షేమ శాఖ కార్యాలయంలో పేద దివ్యాంగుడు బాషాకు త్రిచక్ర వాహనాన్ని ఏడీ అందజేశారు. ఈ సందర్భంగా ఏడీ యస్.అబ్దుల్ రసూల్ మాట్లాడుతూ ప్రభుత్వంతో పాటూ, స్వచ్ఛంద సంస్థలు, దాతల సహకారంతో సమాజంలోఅన్నిరంగాల్లోవెనుకబడినదివ్యాంగులు, అనాథ వృద్ధులు, హిజ్రాల సంక్షేమంకోసం కృషిచేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎన్‌కేసీ సేవా సమితి ప్రధానకార్యదర్శికమల్‌నాథ్‌నుఆయనఅభినందించారు.మహాబోధి కృష్ణమూర్తి, ఫైట్ ఫర్ రైట్స్ సంస్థ అధ్యక్షులు కె.పి.రాజు, కళాకారుడు, పాత్రికేయులు తోట నాగరాజు, కె.అనిల్ కుమార్ రెడ్డి, షార్ట్ ఫిల్మ్ డైరెక్టర్ తరిమెల రాజు, శంకర్ రెడ్డి, సుధాకర్, రమేష్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల సాయం విలువకట్టలేనిది

– వరద బాధితుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.25 లక్షల చెక్ ను అందజేసిన పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు

**ఓడి చెరువు, అక్టోబర్ 10, మనంన్యూస్ :** విజయవాడ వరద బాధితుల సహాయార్థం కోసం పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల తరపున రూ.25 లక్షల చెక్కును పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక సాయం చెక్ ను అందజేశారు. విజయవాడ అమరావతిలోని ప్రభుత్వ సచివాలయంలో ఉన్న మంత్రి నారా లోకేష్ ఛాంబర్ లో గురువారం వారు ఈ చెక్ ను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ బాబు మాట్లాడుతూకష్టాల్లో ఉన్న వరద బాధితులను ఆదుకునేందుకు ఎంతో మానవత్వం చూపి ముందుకు వచ్చిన పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు మరియు ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ని ప్రభుత్వం తరపున ,నా తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. అభివృద్ధిలో ఎంతో వెనుకబడి ఉన్న జిల్లాల్లో సత్యసాయి జిల్లా ఒకటి అన్నారు. ముఖ్యంగా ఆపదలో ఉన్న విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు



ఎంతో మంచి ఉద్దేశ్యం తో వారికి అన్ని విధాలుగా మేమున్నాం ...అంటూ వరద బాధితులకు ఆర్థికంగా సాయం అందించిన పుట్టపర్తి నియోజక వర్గ ప్రజల మేలు ఎన్నటికీ మర్చిపోలేమని అన్నారు. కష్టాల్లో ఉన్నప్పుడు వారికి ధైర్యంగా నిలబడే నిబద్ధత ఉన్న నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అని పేర్కొన్నారు. వారి బాటలో ఎంతో మంది తమ వంతు సహాయంగా వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం తరపున ,టీడీపీ తరపున వారికి కృతజ్ఞతలు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు వరద బాధితులకు ఇది వరకే గన్నవరం ,మైలవరం నియోజవర్గాల్లో ఉన్న వరద బాధితులకు సుమారు రూ. 50 లక్షలు విలువ చేసే ఆహార ధాన్యాలను కూడా బాధిత కుటుంబాలకు మా టీడీపీ ఎమ్మెల్యేలు వసంత కృష్ణ ప్రసాద్ యార్లగడ్డ వెంకట్రావు నియోజకవర్గాల్లో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సహాయం అందించిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే ఈరోజు రూ.25 లక్షల రూపాయలు విరాళంగా అందించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి ప్రభుత్వం తరపున , టీడీపీ తరపున నారా లోకేష్ బాబు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవ కార్యక్రమాలు చేయడంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి పుట్టపర్తి నియోజక వర్గంలో ప్రత్యేకంగా గుర్తింపు ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇలా సేవ చేయడంలో పల్లె రఘునాథరెడ్డి ఎప్పుడు ముందు ఉంటారని అందుకు ఆయన పుట్టపర్తి నియోజకవర్గంలో ప్రజలకు అందించిన సేవలే ఇందుకు నిదర్శనం అని మంత్రి నారా లోకేష్ బాబు మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.

# ఐ.అండ్.పీ.ఆర్ కార్యాలయంలో ఘనంగా ఆయుధపూజ



**అనంతపురం, అక్టోబర్ 10 మనంన్యూస్ :** దసరా ఉత్సవాల సందర్భంగా విజయదశమి పండుగ ముందు నిర్వహించే ఆయుధపూజ కార్యక్రమాన్ని నగరంలోని గుల్జర్ పేటలో రైతు బజార్ వద్దనున్న సమాచార, పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయుధ పూజ సందర్భంగా వాహనాలను శుభ్రం చేసి ఐ.అండ్.పీఆర్ డిఐపీఆర్ఓ పి.గురుస్వామి శెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఐపీ ఆర్ఓ పి.గురుస్వామి శెట్టి మాట్లాడుతూ కార్యాలయ సిబ్బందికి విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో డిపిఆర్ఓ పి.రమేష్ బాబు, పీఆర్ఓ వి.సూర్యనారాయణరెడ్డి, ఏపీఆర్ఓ బి.హరినాథ్ నాయక్, సీనియర్ అసిస్టెంట్ వై.ప్రభావతి, జూనియర్ అసిస్టెంట్ చాంద్ భాష, టైపిస్టు దుర్గా, సుహాసిని, దామోదర్ రెడ్డి,ఆఫీస్ సబార్డినేట్లు కోటప్ప, అమ్మనమ్మ, రాజారావు, నజీర్, డ్రైవర్లు భాస్కర్, కాశిం, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు జయప్రదంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, అక్టోబర్ 10 మనం న్యూస్ ప్రతినిధి :** పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు అనంతపురం జిల్లాలో జయప్రదంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. పంచాయితీ వారోత్సవాలపై జిల్లా, మండల స్థాయి అధికారులతో గురువారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 14 నుండి 20 తేది వరకు నిర్వహించే పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు, గ్రామాలలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలన్నింటిని పండుగ వాతావరణంలో ప్రారంభించాలని పేర్కొన్నారు. జిల్లాలో ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో కార్యక్రమాలను నిర్వహించే విధంగా చూడాలన్నారు. గ్రామాలలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలపై సిటిజన్ ఇన్ఫర్మేషన్ బోర్డులను విధిగా ఏర్పాటు చేయాలన్నారు. పంచాయితీలలో చేపట్టే పనులకు అధికారికంగా ఆమోదం లభించిందన్నారు. ఈ నేపథ్యంలో భూమి పూజ చేసే కార్యక్రమాల ఫోటోలను తప్పనిసరిగా పోర్టల్‌లో నిక్షిప్తం చేయాలన్నారు.రాష్ట్రప్రభుత్వంప్రతిష్టాత్మకంగాభావిస్తున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాలను పండుగ వాతావరణంలో నిర్వహించాలన్నారు. జిల్లాలోని ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలలో ఉపాధి హామీ పథకం ద్వారా ఏ పనులు చేపట్టాలో గుర్తించాలని, మొక్కలు నాటే కార్యక్రమం, రోడ్లు,తదితర పనులను చేపట్టే విధంగా చూడాలన్నారు. చేపట్టబోతున్న పనులను గతంలో చేపట్టలేదని ఏఈ, డిఈ, ఈఈ, ఇలా పై స్థాయి వరకు సర్టిఫై చేయాల న్నారు.పనుల జాబితాను గ్రౌండింగ్ చేసిన పనులన్నీ జియోట్యాగ్ చేయాలన్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల స్థాయి ప్రత్యేక అధికారులు జిల్లాలో నిర్వహించే ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను పూర్తి స్థాయిలో ప్రజలకు అందే విధంగా చర్యలు తీసుకోవాల న్నారు. గ్రామాలు అభివృద్ధి చెందే విధంగా వేగవంతంగా చిత్తశుద్ధితో ప్రతి ఒక్క జిల్లా, మండల, గ్రామ, అధికారు లందరూ ఒకే వేగంతో పనిచేసి జిల్లాను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డ్వామా



పి.డి. సలీమ్ భాష, డిపిఓ, తహసీల్దార్ లు, ఎంపీడీవోలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, పంచాయతీ సెక్రటరీ లు, ఏపిఓలు, పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖలఈఈలు,డిఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజలు పోస్ట్ ఆఫీస్ సేవలు వినియోగించుకోండి

గ్రామణ తపాల ఉద్యోగుల ఆధ్వర్యంలో ర్యాలీ



**తనకల్లు, అక్టోబర్10(మనంన్యూస్):** తనకల్లు మండలంలో డిసిడిపి ప్రోగ్రాంలో భాగంగా జాతీయ గ్రామీణ తపాలా దినోత్సవం సందర్భంగా గురువారంతనకల్లుమండలంలోపనిచేస్తున్నవివిధ గ్రామాల పోస్ట్మాస్టర్లు అసిస్టెంట్ పోస్ట్మాస్టర్లు కదిరి సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ నాయక్ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు.తపాలా ఉద్యోగులు మాట్లాడుతూ మన తపాలా శాఖలో గ్రామీణతపాలాజీవితభీమా,చిన్న మొత్తాల పొదుపు , ఆడపిల్లల కోసం సుకన్య సమృద్ధి యోజన పథకం, పాలసీ 549 రూపాయల కే 1000000 బీమా పథకం, వివిధ పథకాల గురించి ర్యాలీ నిర్వహించడం జరిగినది ఈ ప్రోగ్రాంలో తనకల్లు సబ్ పోస్ట్ మాస్టర్ పీఎం జ్యోతిష్ కుమార్ ,అనిత ,నవీన్ కుమార్,లీలావతి,శ్రీరాములు, రామాంజులు, ప్రదీప్,మరియు మండలంలోని గ్రామీణతపాలా ఉద్యోగులు అందరూ కలిసి కార్యక్రమములో పాల్గొన్నారు.

## పిల్లల ఎదుగుదలపై తల్లులకు అవగాహన

– అంగన్వాడి సూపర్వైజర్ పుష్పవతి



**గుంతకల్లు అక్టోబర్ 10 మనంన్యూస్** : పిల్లల పెరుగుదల పోషక ఆహార లోపంవిషయాలపై గురువారం మండలంలోని కసాపురం,శంకరబండ గ్రామంలోతల్లులకుఅంగన్వాడిసూపర్వైజర్ పుష్పవతి అవగాహన కల్పించారు. విజయదశమి నవరాత్రుల సందర్భంగా దుర్గాష్టమి నీ అంగ న్వాడి కేంద్రాల్లో చిన్నపిల్లలతోఘనంగాజరుపుకున్నారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ పుష్పవతి మాట్లాడుతూపిల్లలపెరుగుదల,పోషకాహారలోపం ఉన్న వారిని గుర్తించేందుకు ప్రతి రోజూ అంగన్వాడీ కేంద్రంలో పిల్లల బరువు, ఎత్తును, రక్తహీనతతో బాధపడుతున్నపిల్లలకుపోషకాహారం అందించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తాం అన్నారు.గర్భిణులకు గుడ్లు, పాలు అందిస్తున్నామని తెలిపారు.

## విజయదశమి నవరాత్రుల సందర్భంగా పేద మహిళలకు చీరలు పంపిణీ

**గుంతకల్లు అక్టోబర్ 10 మనంన్యూస్ :** విజయదశమి నవరాత్రుల సందర్భంగాగురువారంసంచార జాతుల మహిళా సంఘం కార్యలయంలో సంచార జాతులప్రగతిశీలమహిళాసంఘంఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షురాలు ఇందిరాదేవి అధ్యక్షతనలో ముఖ్య అతిథులు గుంతకల్లు టిడీపి ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి చేతుల మీదుగా వందమంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణస్వామి మాట్లాడుతూ.... విజయదశమి, నవరాత్రుల సందర్భంగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేయడం మంచి కార్యక్రమం అన్నారు.మహిళా సంఘం ఆధ్వర్యంలో అనేక మంచి కార్యక్రమాలు కొనసాగించాలని, మహిళా సమస్యలపై మరింత పనిచేయాలని, తెలుగుదేశం ప్రభుత్వం మహిళలకు సున్నా వడ్డీ రుణాలను 10 లక్షల వరకు పెంచిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంచార జాతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. కులయప్ప, డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షురాలు హిమబిందు, రామాంజనేయులు, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి అడ్వకేట్ కృష్ణారెడ్డి, బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు వనగొంది విజయలక్ష్మి పాల్గొన్నారు.



# లేగ దూడలను సంరక్షించాలి : రాష్ట్రీయ గోకుల్ మిషన్





**రాప్తాడు, అక్టోబరు 10, మనంన్యూస్ :** గ్రామీణ పాడి రైతులందరూ లేగ దూడలను సంరక్షించి పాడి ఆవుల పెంపునకు పాడి రైతు లందరూ కృషి చేయాలని రాష్ట్ర పశు గనాభివృద్ధి సంస్థ వైద్యాధికారి శ్రీనివాస రావు పిలుపు నిచ్చారు.గురువారం మారూరులో లెగ దూడల ప్రదర్శన కార్యక్రమమును పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలోరాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ రాష్ట్ర అధికారి శ్రీనివాస రావు , సీఈఓ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పశు గణాభి వృది అధికారి మాట్లాడుతూ దూడలు త్వరగా ఎదకు రావడానికి జున్ను పాలు, మేత, దాణా ప్రాముఖ్యత ఇతరత్ర మెలుకువలు వివరిం చారు.రాష్ట్రీయ గోకుల్ మిషన్, రాష్ట్ర పశు గనాభివృద్ధి సంస్థ 90% కచ్చితత్వం ఉన్న, లింగనిర్ధరిత వీర్య ఎద సూదులను నవంబర్-2022లో గ్రామస్థాయి వరకు సరఫరా చేశారు. ఈ విషయం గురించి ఆయన గ్రామ స్థాయి రైతులతో చర్చించగా, ఈ లింగనిర్ధారిత వీర్యంతొ జన్మించిన దుడలు అన్ని పెయ్యదూడలే జన్మించాయని, దూడలు మేలు జాతిగా ఉన్నాయ్ అని, దూడల ఎదుగుదల కూడా సాధారణ దూడల కన్న మేలు గా ఉందని పాడిన రైతులు శివమ్మ, కరుణాకర్, నరసింహులు, రమేష్ తెలిపారు. భవి ష్యత్తులో ఈ లింగ నిర్ధారిత వీర్యము అత్యధిక ప్రాచుర్యం పొందుతుందని, గ్రామములో అత్యధిక పాడి కొరకు పేయిదూడలు మాత్రమే పొందే ఆధునిక సాంకేతిక విప్లవముగా ఈ పథకం మారగలదని ఆశాభావం వ్యక్తపరిచారు. ఈనాటి లేగ దూడల ప్రదర్శన కార్యక్రమములో, లింగ నిర్దారిత వీర్యం ద్వారా పుట్టిన 15 పెయ్య దూడలు మరియు సాధారణ వీర్యం ద్వారా పుట్టిన 35 దూడలు ప్రదర్శించారు. దూడలను పరిశీలించి వాటిల్లో ఓబిరెడ్డి , నర్సింహులు, కదిరప్ప లను సత్కరించారు.దూడలకు మంచి పోషణ అందిస్తూ, సకాలంలో ఎదసూదులు వేయిస్తూ, ఇతర రైతులకు కూడ దుడల పంపిణీ చేస్తూ, ఆదర్శంగా నిలిచిన ఉప్పర నర్సింహులు బండమీదపల్లి సత్కరించారు.కార్యక్రమంలో వైద్యాధికారి వెంకట స్వామి, సంయుక్త సంచాలకులు, సుధాకర్, రమేష్ రెడ్డి, ప్రకాష్ ,వినోద్ కుమార్, పద్మావతమ్మ, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నగర ఆరాధ్య దేవతకు విశేష పూజలు

– బంగారు ఆభరణాల అలంకరణలు



**బళ్లారి అక్టోబర్ 10,మనం ప్రతినిధి :** విజయదశమి సందర్భంగా బళ్లారి నగరంలోని గురువారందుర్గాష్టమి పురస్కరించుకొని అమ్మవారి ఆలయాల్లో దుర్గాదేవి అలంకార పూజలను విశేషంగా నిర్వహించారు. నేడు ఆయుధ పూజా సందర్భంగాదుర్గాష్టమిపూజల్లో పాల్గొని అమ్మలక న్నమ్మ కరుణించమ్మ దుర్గమ్మ అంటూ ధార్మిక పూజలు చేసి తమ మొక్కలను తీర్చుకున్నారు. బళ్లారి శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారికి బంగారుఆభరణాల అలంకరణతో పూజలునిర్వహిoచి దసరా ఉత్సవాలను విశేషంగా నిర్వహిస్తున్నట్లుతెలిపారునేటినుంచిఆదివారం వరకు అమ్మవారికి బంగారు ఆభరణాలతో అలంకార పూజలు జరుగుతాయన్నారు.నవరాత్రులలోతొమ్మిది రోజులుఆలయ ప్రాంగణంలో అమ్మవారిని ఏర్పాటు చేసి తొమ్మిది రూపాయల్లో అలంకరించి పూజలు నిర్వహించామన్నారు. భక్తులసౌకర్యం కోసం అమ్మవారి దర్శనానికి క్యూలై న్లు ఏర్పాటు చేసి అర్చనలు మహా మంగళహారతి తీర్థ ప్రసాదాలు నిర్వహించారుఆలయంలోని నాలుగు గోపురాలతో పాటురాజగోపురంకి విద్యుత్ దీపాలు అలంకరించి ఆలయాన్ని పూలతో ముస్తాబు చేశారు.సాయంత్రం ఆలయం ముందు ప్రవచన భక్తి గీతాలు సాంస్కృతిక కార్యక్రమాలను ఈ తొమ్మిది రోజులు నిర్వహిస్తున్నామనితెలిపారు.విజయవాడ కనక దుర్గమ్మకుదీటుగాబళ్లారిశ్రీ కనకదుర్గమ్మ ఆలయంకు భక్తులు పోటెత్తారన్నారు కర్ణాటక భక్తులతో పాటు ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల నుంచి కూడా భక్తులువిశేషంగావిచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారన్నారుప్రతికుటుంబంలో మహిళలు తెల్లవారు జామునలేచితలంటుస్నానంఆచరించి సమీపంలోని శమీ వృక్షంకు తొమ్మిది రోజులుపూజలు నిర్వహించివిజయదశమిరోజున దంపతులు కుటుంబ సమేతంగా వెళ్లి దర్శించు కోవడం ఆనవాయితీగా వస్తుంది. సమీపంలోని అమ్మవారి ఆలయానికి వెళ్లి దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు

## ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

– మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించిన డిఐఓ యుగేంద్ర



**గుంతకల్లు అక్టోబర్ 10 మనంన్యూస్ :** ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా అధికారి డిఐఓ యుగేంద్ర మానసిక ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. మెడికల్ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి డాక్టర్ అరుణ,డాక్టర్ హరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఐఓ యుగేంద్ర మాట్లాడుతూ మనిషి ఎప్పుడు ఉత్సహంగా ఉండాలి అంటే మనసు ఉత్సహంగా ఉండాలి.. అయితే ప్రస్తుతం మనిషి యాంత్రిక జీవితాన్ని గడుపు తున్నాడు. నిద్రలేచింది మొదలు పడుకునే వరకు యంత్రంలా పని చేస్తున్నాడు. దీనితో ఒత్తిడికి లోనవుతున్నాడు.ఉద్యోగులే కాదు విద్యార్థులు కూడ మానసిక ఒత్తిడితో బాధపడుతున్నారని అన్నారు. దీని వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. కొందరు ఈ ఒత్తిడి కారణంగా ఆత్మహత్యకు పాల్పడుతున్నారని ఈ అనార్ధాలనింటికి కారణం మానసిక ఆరోగ్యం బాగుండకపోవడమే అని తెలిపారు.కాని మనం మానసిక ఆరోగ్యం గురించి అంతగా పట్టించుకోము. కాని మనిషి శారీరక ఆరోగ్యం బావుండాలి అంటే కచ్చితంగా మానసిక ఆరోగ్యం బావుండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, ఏఎన్ఎం ,ఆశ వర్కర్లు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలి

ఎంపీపీ జయలక్ష్మి

**రాప్తాడు, అక్టోబర్10,మనంన్యూస్ :** రాప్తాడు మండల అభివృద్ధికి పాలక వర్గ సభ్యులందరూ తోడ్పాటు అందించాలని ఎంపీపీ జయలక్ష్మి సూచించారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఉప ఎంపీపీలు రామాంజనేయులు, వరలక్ష్మి, ఎంపీడీవో విజయలక్ష్మి హాజరయ్యారు. ఎంపీపీ జయలక్ష్మి మాట్లాడుతూ రాప్తాడు మండలంలోని గ్రామాల అభివృద్ధికి మండల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన చికిత్సను అందించి,గర్భిణీలకు ఆసుపత్రుల్లోనే కాన్పులు చేయాలన్నారు. తాగునీటికి సమస్యలు లేకుండా పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం మంజూరుచేసిన నిధులతో సకాలంలో అభివృద్ధి చేయించాలన్నారు. మండల సర్పంచులుమాట్లాడుతూగడచిన ఐదు సంవత్సరాలలో ప్రభుత్వం మంజూరు చేసిననిధులవివరాలుసమాచారంఇవ్వాలనిఅర్జీ సమర్పించారు. కార్యక్రమంలో 16 పంచాయితీల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖల మండల అధికారులు పంచాయితీ కార్యదర్శిలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# భారత్ అంటే దేశం కాదు బ్రాండ్ అని నిరూపించిన రతన్ టాటా



**పెనుకొండ అక్టోబర్ 10 మనంన్యూస్ :** భారత్ అంటే దేశం కాదు బ్రాండ్ అని రతన్ టాటా నిరూపించారని హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారథి తెలిపారు. పెనుకొండ పట్టణంలో హిందూపురం పార్లమెంటు సభ్యుల కార్యాలయం నందు హిందూపురం పార్లమెంటు సభ్యులు బి కే పార్థసారథి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ పారిశ్రామికవేత్త, టాటా గ్రూప్ చైర్మన్, పద్మ విభూషణ్, భారత దేశ జాతిరత్నం శ్రీ రతన్ నోవల్ టాటా మరణం భారతదేశానికి తీరని లోటని, భారతదేశ పారిశ్రామిక రంగానికే కాదు, ప్రపంచ పారిశ్రామిక రంగానికి రతన్ టాటా ఆదర్శంగా నిలిచారన్నారు.ఆయన నేతృత్వంలో ఉప్పు నుండి మొదలుకొని, విమానయాన రంగం లో వరకు భారత దేశపు అణువణువులో టాటా అనే పేరు ప్రతిధ్వనించేలా వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించారు. ఆయన హయాంలో టాటా అంటే భారతదేశపు ఉనికిగా అంతర్జాతీయ సమాజం ముందు నిలబెట్టారు. ఆయన కేవలం పారిశ్రామిక వేత్తగా కాకుండా గొప్ప మానవతావాదిగా ఆయన సమాజానికి చేసిన సేవలు అనిర్వచనీయం. కోవిడ్ సమయంలో 1500 కోట్ల రూపాయల విరాళం ఇచ్చినమహనీయుడని తెలిపారు. ఈ బాధాకరమైన సమయంలో తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, టాటా గ్రూప్ సంస్థల కుటుంబ సభ్యులకు, ఆయన అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రతన్ టాటా అనే పేరు ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోతుందని ప్రతి తరానికి ఆదర్శప్రాయంగా నిలచిన మహోన్నత వ్యక్తికి అంతిమ వీడ్కోలు తెలియజేశారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖాతాదారుల సమావేశం



**బొమ్మనహల్ అక్టోబర్ 10 మనంన్యూస్ :** మండల పరిధిలోని దర్గాహొన్నూరు గ్రామంలోని కెనరా బ్యాంకు బ్రాంచ్,నందు బ్రాంచ్ మేనేజర్ ఎం.లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో గురువారం ఖాతాదారుల సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్.ఎం. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఇప్పటివరకు అకౌంట్ లేని వారు కొత్త అకౌంట్ ను ఓపెన్ చేసుకోవాలనిఅర్హత కలిగినటువంటి అన్ని రకల రుణాలను ఖాతాదారులు సద్వినియంచేసుకోవాలని,కెనరఏంజెల్‌ఖాతా,కెనరా ఎస్పైర్,సెలెక్ట్ యస్.బి, పలు వంటివి,పథకాలు గురించి ఖాతాదారులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది,హరినాథ్,సుధీర్, శ్రీనివాసులు,క్రిష్టప్ప,రాజశేఖర్, ఏలిసా,పద్మ వెలుగు యానిమేటర్లు,రైతులు,ప్రజలు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసులు ఆకస్మిక దాడి : 14 మంది పేకాటరాయళ్లు పట్టివేత

**గోరంట్ల అక్టోబర్ 10 మనంన్యూస్ :** పేకాట స్థావరంపై స్థానిక సీఐ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఆకస్మిక దాడి నిర్వహించి 14 మందిని పట్టుకొని వారి వద్ద నుండి కొంత నగదును ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు స్థానిక సీఐ బోయ శేఖర్ తెలిపారు. స్థానిక సీఐ బోయ శేఖర్ తెలిపిన వివరాల మేరకు గురువారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో గోరంట్ల మండలం వడిగే పల్లి పంచాయతీ పరిధిలోని బోయనపల్లి తండా కు సమీపంలో ఎర్రకొండ వద్ద జరుగుతున్న పేకాట స్థావారం పై స్థానిక పోలీసులు సిఐ ఆకస్మిక దాడి చేసి పేకాట ఆడుతున్న 14 మంది వ్యక్తులను పట్టుకొని,వారివద్ద నుండి లక్షా మూడు వేల మూడు వందల ఇరవై అయిదు రూపాయల (1,03,325) నగదును మరియు 10 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని, సీజ్ చేసి,కేసు నమోదు చేసినట్లు సిఐ శేఖర్ తెలిపారు

# నేడు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కనుకూరు పర్యటన



**శెట్టూరు అక్టోబర్10 మనంన్యూస్ :** కళ్యాణదుర్గం నియోజకవర్గ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మండల పరిధిలోని కనుకూరు గ్రామంలో ఉన్న దుర్గాదేవి సన్నిధిని దర్శించుకోవటానికి శుక్రవారం10:00 గంటలకు రానున్నట్లు మండల పార్టీ కన్వీనర్ టీఆర్. తిప్పేస్వామిమాజీ జడ్పీటీసీ కవిత గురుప్రసాద్ తెలిపారు. దర్శనం అనంతరందుర్గాదేవి సన్నిధిలో మహాత్మాగాంధీ లీడర్ షిప్ అవార్డు అందుకొన్న సందర్భంగా ఎమ్మెల్యే కు సన్మాన కార్యక్రమం జరుగుతుందని ఆ పార్టీ నాయకులుతెలిపారు.కావున మండల పరిధిలో ఉన్న టీడీపీ శ్రేణులుపెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనివారు కోరారు.

# ఆమడగూరులో ఫుట్ పాత్‌ను ప్రారంభించిన కర్ణాటక ఎమ్మెల్యే క్రిష్టప్ప



**ఆమడగూరు, అక్టోబర్ 10 మనం న్యూస్ :** ఆమడగూరు మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి బస్టాండ్ ప్రాంతం వరకు ఫుట్ పాత్ సౌకర్యం లేక మండల ప్రజలు,విద్యార్థులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొనే వారు. స్థానిక సర్పంచ్ షబ్బీర్ ఫుట్ పాత్ విషయంపై కర్ణాటక ఉత్తర హల్లి ఎమ్మెల్యే క్రిష్టప్ప మండల కేంద్రంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దర్శనానికి విచ్చేసిన సందర్భంగా ఫుట్ పాత్ విషయంపైవివ్వవించుకోగా ఇందుకు స్పందించిన కర్ణాటక ఎమ్మెల్యే కిష్టప్ప వెంటనే దాదాపు రెండు లక్షలు 25 వేల రూపాయలు డబ్బులు వెచ్చించి ఫుట్ పాత్ కోసం తన సొంత డబ్బులను ఖర్చు చేశారు. దీనికి తోడు సర్పంచు షబ్బీర్ స్థానిక నాయకులు సహకారంతో దాదాపు 5 లక్షల రూపాయలు వెచ్చించి ఫుట్ పాత్ పనులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి బస్టాండ్ ప్రాంతం వరకు అత్యంత సుందర వంతంగా ఫుట్ పాత్ పనులను పూర్తి చేశారు. గురువారం కర్ణాటక ఎమ్మెల్యే చేతుల మీదుగా ఫుట్ పాత్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా కర్ణాటక ఎమ్మెల్యే కృష్టప్పమాట్లాడుతూచౌడేశ్వరి అమ్మవారి ఆశీస్సుల తో ఆమడగూరులో ప్రజలు సౌకర్యం కోసం ఫుట్‌పాత్‌సౌకర్యంఏర్పాటు చేశామన్నారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు అమ్మవారి ఆశీస్సులతో శ్రీకారం చుడతామన్నారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ షబ్బీర్, స్థానిక నాయకులు దొడ్డం మూర్తి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీగిరి శక్తిపీఠంలో దుర్గామాత అవతారంలో మహేశ్వరి దేవి



**పెనుకొండ అక్టోబర్ 10 మనంన్యూస్ :** మండల పరిధిలోని చంద్రగిరి గ్రామంలో వెలసిన శ్రీగిరి మహేశ్వరి శక్తిపీఠం నందు నవరాత్రులసందర్భంగా గురువారం మహేశ్వరి మాతను దుర్గామాతగా అలంకరించి అనేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికిగణపతి హెూమం పుష్పాలంకరణ చండీ హెూమం, అమ్మవారి ఉయ్యాల సేవ, మహామంగళహారతి, తీర్థప్రసాద వినియోగములు నిర్వహించామని శ్రీగిరి శక్తి పీఠం వ్యవస్థాపకులు దేవేంద్ర స్వామి తెలిపారు.

# గోరంట్ల సీఐ శేఖర్ ఆధ్వర్యంలో ఆపరేషన్ స్వేచ్ఛ స్పెషల్ డ్రైవ్

## స్పెషల్ డ్రైవ్ లో 14 మంది చిన్నారులను గుర్తించి...వెట్టి చాకిరి నుండి విముక్తి...చిన్నారులు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ - స్థానిక సీఐ బోయ శేఖర్



**గోరంట్ల అక్టోబర్ 10 మనంన్యూస్ :** వెట్టిచాకిరీ నిర్మూలనకు పోలీస్, రెవెన్యూ, సోషల్ వెల్ఫేర్, లేబర్, మెడికల్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, చైల్డ్‌లైన్ శాఖల సమన్వయంతో స్థానిక సీఐ శేఖర్ ఆధ్వర్యంలో మండల పరిధిలో ఆపరేషన్ స్వేచ్ఛ పేరుతో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు సీఐ శేఖర్ తెలిపారు. మండల వ్యాప్తంగా మరియు గోరంట్ల పట్టణంలో కర్మాగారాల్లో, వ్యాపార కూడళ్లలో వెట్టిచాకిరికీ గురవుతున్న వారిని గుర్తించి వారికి పునరా వాసం కల్పిస్తామని, వెట్టిచాకిరి చేయిస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సిఐ తెలిపారు.గురువారం గోరంట్ల పట్టణంలో ఆపరేషన్ స్వేచ్ఛ స్పెషల్ డ్రైవ్ నిర్వహణలో ఇటుక బట్టీలు, చెప్పుల దుకాణాలు, కిరణాల దుకాణాలు, మెకానిక్ షాపులు, గుజిరి షాపులలో ఆపరేషన్ స్వేచ్ఛ కార్యక్రమం నిర్వహించగా 14 మంది చిన్నారులను గుర్తించారు. వీరిని వెట్టి చాకిరి నుండి విడిపించి,పోలీస్‌స్టేషన్కు తరలించి, తల్లిదండ్రుల వద్దకు చేర్చి వారికి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు స్థానిక సీఐ శేఖర్ తెలిపారు. ఈ ఆపరేషన్ స్వేచ్ఛ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది,ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి పాల్గొన్నారు.



# బాలికను ఉన్నత చదువులు కోసం కృషి చేస్తాం

## మైనర్ బాలికను పరామర్శించిన ఆర్డీవో సువర్ణ

**ఆమడగూరు, అక్టోబర్ 10 మనంన్యూస్ :** మండల పరిధిలోని పుట్లవాండ్లపల్లి గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలిక గత పది రోజులు క్రితం అత్యాచారం పాల్పడిన సంఘటన వెలుగు లోకి వచ్చింది. ఇందుకు స్పందించిన పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ పుట్లవాళ్లపల్లి గ్రామానికి చేరుకుని మైనర్ బాలికను, కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. బాలికతో మాట్లాడి ప్రభుత్వం బాలిక ఉన్నత చదువులు కోసం కృషి చేస్తుందని ఆర్డీవో సువర్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రామనాథ్ రెడ్డి, ఆర్ఐ ఈశ్వరయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాదేవి, వీఆర్వో పవన్, తదితరులు పాల్గొన్నారు



# రతన్ టాటా మరణం భారతదేశానికి తీరనిలోటు : టీడీపీ నాయకులు



**పెనుకొండ అక్టోబర్ 10 మనంన్యూస్ :** రతన్ టాటా మరణం భారత దేశానికి తీరని లోటు అని టిడిపి నాయకులు తెలిపారు.పెనుకొండ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ నాయకులు రతన్ టాటాకు ఘనంగా నివాళులు అర్పించారు.ప్రముఖ పారిశ్రామికవేత్త, టాటా గ్రూప్ చైర్మన్, పద్మ విభూషణ్, భారతదేశ జాతిరత్నం శ్రీ రతన్ నోవల్ టాటా మరణం పారిశ్రామిక రంగానికి అయన సేవలు అమోఘమని ఆయన హయాంలో టాటా అంటే భారతదేశంలో ఆయన వ్యాపారమే కాకుండా సమాజం కోసం అయన ఆదాయంలో సగభాగం సమాజ సేవకు వినియోగించారన్నారు.ఆయన కేవలం పారిశ్రామిక వేత్తగా కాకుండా గొప్ప మానవతావాదిగా ఆయన సమాజానికి చేసిన సేవలు అనిర్వచనీయమన్నారు కోవిడ్ సమయంలో కొన్ని వందల కోట్ల రూపాయల విరాళం ఇచ్చిన మహనీయుడని తెలిపారు. ఆయన ఆస్తిలో సైతం సగభాగం పైగా ప్రజలకు దారాదత్తం చేసిన వ్యక్తి రతన్ టాటా అని వారు పేర్కొన్నారు.కార్యక్రమంలో తెదేపా పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు, నంజుండ, వాసుదేవరెడ్డి, బాబిరెడ్డి, మాధవరెడ్డి,చెన్నరాయుడు, అంజనప్ప,మురళీ, సాయి రమేష్, గోపాల్, శివానాయక్, మూర్తి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పుడావైస్ చైర్మన్‌గా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్



**పుట్టపర్తి అక్టోబర్ 10 మనంన్యూస్ :** పుట్టపర్తి పట్టణాభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్‌గా జిల్లాజాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కు పూర్తి అదనపు బాధ్యత స్వీకరణతోప్రభుత్వం నియమించింది.రాష్ట్రంలోని 14 పట్టణాభివృద్ధి సంస్థల్లో వైస్ చైర్మన్ల నియామకం బాధ్యతలను అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలోపుడా డిప్యూటీ డైరెక్టర్ మల్లయ్య, ఏవో. నర్సారెడ్డి,టిపిఎరేవాపతి, ప్లానింగ్ సెక్రెటరీ అనిల్ కుమార్ గురువారం జిల్లా కలెక్టరేట్‌లోజాయింట్‌కలెక్టర్‌నుమర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలను అందజేసిశుభాకాంక్షలుతెలిపారు.తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు వైస్ చైర్మన్ గాఈ నిర్ణయం అమలు ఉంటుందని ప్రభుత్వ ఆదేశాలు స్పష్టంగా ఉన్నాయి.

# "ఆపరేషన్ స్వేచ్ఛ. జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయండి

శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న



**పుట్టపర్తి అక్టోబర్ 10 మనంన్యూస్ :** జిల్లావ్యాప్తంగా మైనర్ బాల బాలికల ను పనిలో ఉంచుకోకుండా ఆపరేషన్ స్వేచ్ఛ విజయవంతంగా నిర్వహిం చాలనిశ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాలతో శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు, మహిళా పోలీసులు, స్వచ్ఛంద సంస్థ సిబ్బంది ఆపరేషన్ స్వేచ్ఛ కార్యక్రమం నిర్వహించారు. మోటార్ మెకానిక్ షాపులు, గుజరి షాపులు, కిరాణా షాపుల వద్దకు వెళ్లి 14 సంవత్సరముల లోపు బాలురు పనిచేయుట నేరమని సూచించారు. గోరంట్ల పట్టణంలో సి ఐ శేఖర్, తన సిబ్బందితో పాటు ఐసిడిఎస్ సిబ్బందితో కలిసి వెళ్లి గుజిరి షాపులోలలో మైనర్లను పనిలో పెట్టుకున్న 14 మంది పిల్లలను విముక్తి కలిగించారు. అదేవిధంగా పుట్టపర్తి, ఆమడగూరు, కదిరి,మడకశిరపెనుగొండజిల్లాలోనితదితర ప్రాంతాలలో పోలీస్ అధికారులు ఐసిడిఎస్ స్వచ్ఛంద సంస్థ సిబ్బందితో కలిసి వెళ్లి ఆపరేషన్ స్వేచ్ఛ కార్యక్ర మం నిర్వహించారు. మైనర్లను పనులు పెట్టుకొనుట వారి హక్కులకు భంగం కలిగించుట నేరమని తెలియజేయడంతో పాటు మైనర్లను ఎక్కడైనా పనిలో పెట్టుకున్నారని వారికోసం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు షాపు యజమానులకు వివరిస్తూ,మైనర్లను పనిలో ఉంచుకోవడం నేరమని పోలీస్ అధికారులు, మహిళా పోలీసులు, ఐసిడిఎస్ సిబ్బంది సూచించారు.



అమడగూరు అక్టోబర్ 10 మనంన్యూస్ : మండల పరిధిలోని మహమ్మదాబాద్ గ్రామ శివారులో సుబ్బయ్య నార వద్ద మామిడి తోటలో కాపలా ఉంటున్న మహిళ అనుమానాస్పద స్థితిలో మరణించిన పెనుగొండ పట్టణానికి చెందిన రామలక్ష్మమ్మ అనే మహిళ మృతికి గల కారణాలను గురువారం నాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ సునీత సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం అమడగూరు పోలీస్ స్టేషన్ను తనిఖీ చేసి కేసుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే నిందితుని పట్టుకొని విచారణ జరిపి దోశికి శిక్ష పడేలా చూస్తామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో నల్లమాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ సునీత పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న కర్ణాటక ఎమ్మెల్యే క్రిష్టప్ప దంపతులు

– పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ ధర్మకర్త, కమిటీ సభ్యులు





**ఆమడగూరు, అక్టోబర్ 10 మనంన్యూస్ :** ఆమడగూరు మండల కేంద్రం లో వెలిసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారిని కర్ణాటక ఎమ్మెల్యే క్రిష్టప్ప చౌడేశ్వరి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. తొలుత ఎమ్మెల్యే కిష్టప్పకు ఆలయ ధర్మకర్త పొట్టా పురుషోత్తం రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కిష్టప్ప దంపతులకు స్వాగతం పలికారు. అనంతరం మంగళ వాయిద్యాలుతోపాటు , పూర్ణకుంభంతో ఎమ్మెల్యే దంపతులను ఆహ్వానించారు. అనంతరం చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు ఆలయంలో ఏర్పాటుచేసిన హోమంలో పాల్గొని వేద మంత్రోత్సవాల మధ్య దాదాపు మూడు గంటల పాటు హోమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రిష్టప్ప మాట్లాడుతూ మా ఇలువేల్పు దైవమైన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఏడాది విజయదశమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. ఈ ఏడాది కూడా అమ్మ వారి ఆశీస్సులు కోసం కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శి దర్శించు కున్నామన్నారు. అమ్మ వారి ఆశీస్సులు ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు ఎమ్మెల్యే కిష్టప్ప పేర్కొన్నారు. అమ్మ వారి ఆశీస్సులతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మ వారి ఆలయ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అందరి సహకారంతో ముమ్ముందు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతానన్నారు. అనంతరం ఎమ్మెల్యే కిష్టప్ప దంపతులకు ఆలయ ధర్మ కర్త పొట్టా పురుషోత్తం రెడ్డి, కమిటీ సభ్యులు దుస్సల కప్పి , పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యమణి గాయత్రి, ఎమ్మెల్యే మిత్ర బృందం మంజునాథ్, గోవిందరాజు, శంకరప్ప, జనార్ధన్, శ్రీనివాస్, వెంకటేష్, ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తం రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఉమాదేవి, శ్రీనివాస్ రెడ్డి, రామీరెడ్డి, సర్పంచ్ షబ్బీర్, దొడ్డం మూర్తి,ఐ రాము, దొడ్డం అశోక్, మురళి స్వామి, సప్లయర్ రమేష్, జనార్ధన్, డాక్టర్ సమరం, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న కందికుంట దంపతులు

**కదిరి అక్టోబర్10 మనంన్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని గురువారం విఐపి విరామ దర్శనంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు కందికుంటకు దర్శనం కల్పించి కందికుంట దంపతులకు వేద ఆశీర్వచనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కందికుంట మాట్లాడుతూ చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర అన్ని విధాల అభివృద్ధి చెందాలని కదిరి నియోజవర్గ ప్రజలు పాడిపంటలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆ దేవదేవుని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.



# దసరా ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి

**పెనుకొండ అక్టోబర్ 10 మనంన్యూస్ :** స్థానిక మండల పరిధిలోని చంద్రగిరి గ్రామంలో వెలసిన శ్రీగిరి మహేశ్వరి శక్తిపీఠంలో నిర్వహిస్తున్న దసరా ఉత్సవాల్లో బుధవారం మాజీమంత్రి మాలగుండ్ల శంకర్ నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రికి ఘన స్వాగతం పలికారు. పీఠాధిపతి దేవేందర్ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ గీతా రామ్మోహన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ రామాంజనేయులు, నాయకులు ఓబిరెడ్డి, వెంకట్రాముడు, మల్లికార్జున పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే ఎంఎస్ రాజుకు శుభాకాంక్షలు

– పెనుకొండ ఆర్డిఓ ఆనంద్ కుమార్



**మడకశిర, అక్టోబర్ 10,మనంన్యూస్:** మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజుకు పెనుకొండ ఆర్డిఓ ఆనంద్ కుమార శుభాకాంక్షలు తెలియజేశారు. పెనుకొండ ఆర్డిఓగా కొత్తగా బాధ్యతలను స్వీకరించిన ఆనంద్ కుమార్ గురువారం మడకశిర పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజును మర్యాద పూర్వకంగా కలసి పూలబొకేనందించి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రొళ్ల, మడకశిర, అమరా పురం మండలాల్లో తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన అనుభవం ఉన్న ఆనంద్‌కుమార్‌పెనుకొండఆర్‌డిఓగారావడంఈ ప్రాంతప్రజల అదృష్టమ న్నారు. మడకశిర నియోజకవర్గం ప్రాంత ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిం చేందుకు తమవంతు బాధ్యతగా కృషి చేయాల్సిందిగా కోరారు.

# మడకశిర డిపోనుంచి కర్నూలుకు కొత్తగా ఆర్‌టీసి బస్ సర్వీస్ ప్రారంభం

– ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

**మడకశిర, అక్టోబర్ 10,మనంన్యూస్:** మడకశిర ఆర్‌టిసి డిపో నుంచి కర్నూలుకు గురువారం కొత్త బస్ సర్వీసును ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ప్రారం భించారు.ఎమ్మెల్యేతో పాటు పార్టీ ఇంచార్జ్ తిప్పేస్వామి, డిపో మేనేజర్ తదిత రులు కలసి బస్‌కు పూజలు జరిపి పచ్చ జెండా ఊపి కొత్త సర్వీస్ ను ప్రారంభించారు. ఎమ్మెల్యే స్వయాన బస్ నడిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మడకశిర ఆర్‌టిసి డిపో అభివృద్ధికి తన వంతు బాధ్యతగా కృషి చేస్తానన్నారు. దీనిలో భాగంగానే ఇటీవలే రాష్ట్ర రవాణా శాఖ మంత్రిని కలసి మడకశిరకు కొత్తగా 30 బస్సులు కేటాయించాలని అభ్యర్థించడం జరిగింద న్నారు.తమవిన్నపాన్ని ఆలకించిన మంత్రి సానుకూలంగా స్పందించర న్నారు. మడకశిరడిపోనుంచిపుణ్యక్షేత్రాలతో పాటు, విజయవాడ తదితర ప్రాంతాలకు కొత్తబస్సుసర్వీసులుప్రారంభించేదిశగాచర్యలు చేపట్టినట్లు ఆయన వివరిం చారు.కార్యక్రమంలో ఆర్‌టిసి అధికారులు సిబంది, నాయకులు పాల్గొన్నారు.



# మాజీ ముఖ్యమంత్రిని వివాహ మహోత్సవానికి ఆహ్వానం

గోరంట్ల మండల వాసి...గుంటిపల్లి నరేందర్ రెడ్డి



**గోరంట్ల అక్టోబర్ 10 మనంన్యూస్:** గోరంట్ల మండలం వానవోలు పంచాయతీ గుంటిపల్లి గ్రామానికి చెందిన కుటాగల్ లీలావతి మరియు వెంకట రంగా రెడ్డి కుమారుడు నరేంద్ర రెడ్డి, మాధురి వివాహ మహోత్సవ కార్యక్రమం కర్ణాటక లోని బాగేపల్లి యస్ ఆర్ కళ్యాణమంటపంలో అక్టోబర్ 24వ తేదీన బంధు మిత్రులతో కలసి ఘనంగానిర్వహించనున్నారు. ఈ వివాహ మహోత్సవకార్యక్రమానికి పులివెం దుల విద్యానంద రెడ్డి, గుంటిపల్లి కుటాగుల నరేందర్ రెడ్డి టేకు లోడు అభిషేక్ రెడ్డి, సింగిరెడ్డిపల్లి గిరి విజయవాడ తాడేపల్లిలోని మాజీ ముఖ్య మంత్రి ఇంటికి వెళ్లి వివాహ మహోత్సవఆహ్వానం పత్రిక ను వైయస్ జగన్మో హన్ రెడ్డి అందజేసి వివాహ మహోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించారు.

# చీనే తోట దగ్ధం

10 లక్షలు వరకు ఆస్తి నష్టం



**గార్లదిన్నె అక్టోబర్ 10 మనంన్యూస్** : మండల పరిధిలోని పి కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతు ప్రభాకర్ రెడ్డి చీని తోటకు గురువారం మధ్యాహ్నం గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో 1050 చిన్ని చెట్లు అగ్నికి ఆహుత య్యాయి. రైతు తెలిపిన వివరాలు ప్రకారం తన ఏడు ఎకరాల పొలంలో 9 సంవత్సరాల కిందట చీని చెట్టు నాటాన ని ప్రస్తుతం అవి పంట దశలో ఉన్నాయన్నారు. వీటికి నిప్పు పెట్టడంతో పంటకు వేసిన పైపులు డ్రిప్ వైరు నీటి ట్యాంకులు పూర్తిగా కాలిపోయాయని కన్నీరు మున్నూరు అయ్యారు. దీనితో పది లక్షల రూపాయలు నష్టం వాటిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. నాకు జీవనాధారంచీనితోటని అది కాలిపోవడంతో బతుకు తెరువు లేకుండా పోయిందన్నారు. లక్ష రూపాయల అప్పు చేసి పంట సాగు చేశానని ప్రస్తుతం అప్పులు ఎలా తీర్చాలని ఎలాగైనా ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## రతన్ నావల్ టాటా మరణం తీరనిలోటు

– కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి



**మడకశిర, అక్టోబర్ 10,మనంన్యూస్:** రతన్ నావల్ టాటా మరణం తీరని లోటని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి తన సంతాపం వ్యక్తం చేసారు. ఆయన పవిత్రమైన ఆత్మకు శాంతి ప్రసాదించాలని ఆయన భగవంతుడిని ప్రార్థించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రతన్ టాటా నిస్క్రమణతో భారతదేశం ఒక ప్రతిష్టాత్మకమైన కుమారుడిని కోల్పోయి ందన్నారు. అతని వారసత్వం దూర దృష్టి గల పరోపకారి, సమ్మిళిత వృద్ధికి ఛాంపియన్‌గా ఉంటుందన్నారు. రతన్ టాటా సమగ్రత, నైతిక నాయకత్వాన్ని మూర్తీభవించారన్నారు. దేశాభివృద్ధి పట్ల ఆయనకున్న తిరుగులేని నిబద్ధత ఆయననుఆశస్ఫూర్తికిచిరస్థాయిగా నిలిపిందన్నారు. అతను మిలియన్ల మందికి చిహ్నంగా చిరస్థాయిగా మిగిలి పోయారని ఆయన గుర్తుచేసారు. ఈ రోజు మనకు తెలిసిన భారతదేశాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషించిన మరణం లేనిమహాశక్తినన్నారు. ఆయనకుటుంబానికి, ఆత్మీయులకు, ఆయనను అభిమా నించేఅసంఖ్యాకవ్యక్తులకు నా హృదయపూర్వక సానుభూతిని తెలియజేసారు.

# దసరా కానుకగా నిత్యావసరసరుకులు వితరణ

ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటాకు గుమ్మనూరు ఈశ్వర్ నివాళులు





**పామిడి అక్టోబర్ 10 మనంన్యూస్:** స్థానిక పంచాయితీ కార్యాలయంలో పట్టణ పంచా యతీ కార్యాలయం నందు పంచాయతీ సిబ్బందికి కార్మికులకు గుమ్మనూరు ఈశ్వర్ చేతుల మీదుగా దసరా కానుకగా నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. అలాగే గుమ్మనూరు ఈశ్వర్ టీడీపీ నాయకుల ఆద్వర్యంలో ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటా స్వర్గస్తులైన సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు, ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా పామిడి పంచాయతీ పరిధిలో ఉన్న పారిశుద్ధ్య కార్మికులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని మన ప్రభుత్వం వచ్చిన వెంటనే 100 రోజులు గడిచిన సంద ర్భంగా గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు పారిశుద్ధకార్మికులకు దసరా కానుకగా నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని గుమ్మనూరు ఈశ్వర్ తెలియజేశారు . ఈ కార్యక్రమంలో పామిడి పట్టణ ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు మరియు పంచాయితీ అధికార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న వీఆర్వోలకు ఘన సత్కారం

**కణేకల్ అక్టోబర్ 10 మనంన్యూస్ :** మండలంలోని బొమ్మనహల్, ఉంతకల్, ఏ లంజి గ్రామాలలో గ్రామ రెవెన్యూ అధికారులుగా బాధ్య తలు నిర్వహిస్తున్న వీరు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గురువారం బదిలీ పై ఇతర మండలాలకు వెళ్లారు. ఈ నేపథ్యంలో అక్కడి సిబ్బంది వీరికి పూలమాలతో సాల్వతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మానసిక ప్రశాంతతతోనే సంపూర్ణ ఆరోగ్యం




**బొమ్మనహాల్ అక్టోబర్10 మనంన్యూస్ :** మానసిక ప్రశాంతత ఉన్నప్పుడే మనిషి సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటాడని వైద్య సిబ్బంది పలు జాగ్రత్తలపై మండలపరిధిలోనిగోనెహాళ్, ఉద్దే హాల్ గ్రామాలలో ఆయా సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. గురువారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగాఅవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి కాలంలో ప్రజలు అధికంగా ఫోన్లు, కంప్యూటర్లు, పని ఒత్తిడిలో పడి యాంత్రిక జీవనం గడుపుతున్నారన్నారు. తద్వారా టెన్షన్, డిప్రెషన్ అధికమై రక్తపోటుగుండెపోటుమధుమేహం వంటి వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. ఆరోగ్యకరజీవనశైలిలేకవివిధరకాలమానసిక సమస్యలతో సతమతమవు తున్నారన్నారు. కాబట్టి మానసిక ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతిరోజువ్యాయామం, యోగావంటివిచేయాలని సూచించారు.

## దుర్గాష్టమి ప్రత్యేక పూజల్లో గుంతకల్లు తహశీల్దార్ రమాదేవి

**గుంతకల్లు అక్టోబర్ 10 మనంన్యూస్** : విజయదశమి శరణ్ నవరాత్రులు లో భాగంగా గురువారం పట్టణంలోని విశ్వ హిందు పరిషత్, మాతృ శక్తి, దుర్గ వాహిని, ఆధ్వర్యం లో కసాపురం రోడ్ లోని భవాని దేవాలయంలో దుర్గాష్టమి ప్రత్యేక పూజల్లో ముఖ్య అతిథులుగా తహసీల్దార్ రమాదేవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా నాయకురాలు వనగుంది విజయలక్ష్మి, జింకలసరస్వతి జిల్లా మాతృ శక్తి సంయోజక్ కొడిదల జయలక్ష్మి, పట్టణమాతృశక్తిసంయోజక్ కోనంకి బిందు, పట్టణ దుర్గ వాహిని సంయోజక్ పరిమళ అచర్ , సహా సంయోజక్ లింగుట్ల అశ్విని, మాతృమూర్తులు గద్వాల మధుమతి , పద్మవతి, అన్నపూర్ణ, పావని తదితరులు పాల్గొన్నారు.



# అవార్డు జర్నలిస్టుకు ఆత్మీయ జర్నలిస్టుల సన్మానం

**నల్లమాడ అక్టోబర్ 10 మనంన్యూస్:** గత 30 దశాబ్దాల కాలం పాత్రికే యుల రంగంలో పనిచేసి సంచనాత్మక కథనాలు రాసి ప్రజలు పాఠకులతో అనేక ప్రశంసలు అందుకున్న నల్లమాడ మండలం, రెడ్డిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ టి.డి.జయరామిరెడ్డిని గురువారం కదిరి టౌన్ బాలికల పాఠశాలలో నిర్వహించిన పాత్రికేయల సన్మాన సభలో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు ఉదయం రమణ మాట్లాడుతూ గతంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని సమాజానికి ఉపయోగపడే అనేక సంఘటనలను వార్త కథనాల ద్వారా ప్రచురించేందుకు ఎంతో కృషి చేశారని అందుకే అతని సేవలను గుర్తించి రెండు నేషనల్ అవార్డులను దక్కాయని ఇతనిని ఆదర్శంగా తీసుకొని ప్రస్తుత పాత్రికేయులు సమాజానికి ఉపయోగపడే వార్తలు రాయాలన్నారు. మరో సీనియర్ జర్నలిస్టు నల్లచెరువు గంగరాజు మాట్లాడుతూ పత్రికలలో పనిచేసే సమయంలో పక్షపాతి ధోరణి లేకుండా నిజంగా నిర్భయంగా వార్తలు రాసి ప్రజలకు చేరువై ప్రజల మధ్యనే ఉండి వారి సహకారానికి ఎంతో సహనంగా పనిచేశారని ఇలాంటి పాత్రికేయునుకి అవార్డులు రావడం మన అందరికీ ఎనలేని సంతోషం దాయకమన్నారు. అనంత వాణి పత్రిక సంపాదికులు శివప్ప మాట్లాడుతూ జయరామిరెడ్డి వార్త సేకరణలో ఎన్నో మెలకువలు ఆచరించి పాఠకులను ఆకట్టుకునే విధంగా వార్తలు రాసి పాఠకుల మన్ననలు పొందారు అన్నారు. అంతేకాక చిన్న పత్రికల వారిని కూడా ప్రోత్సహించారని నాకు ముఖ్యంగా



ఆదర్శప్రాయుడని ప్రస్తుతం రెండు జాతీయ అవార్డులను అందుకునేందుకు నాకుచాలా సంతోషకరమని అన్నారు. మరొక సీనియర్ జర్నలిస్టు రామచంద్ర మాట్లాడుతూ పాత్రికేయల రంగంలో అనేక సమస్యలు ఎదురైన వాటినే అధికమించి ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిదిగా నిలిచి అనేక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వరమే పరిష్కరించేందుకు సమాజములో ప్రతిష్టలు పెరిగాయని అందుకు ఫలితంగా రెండు అవార్డుల అందుకోవడం మన పాత్రికేయులకు ఎంతో మంచి గౌరవం అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల విలేకరులు పాల్గొని ప్రసంగించారు. వామపక్ష నాయకులు తిప్పన్న, రైతు సంఘం నాయకులు పి.చంద్రమోహన్ రెడ్డి, ఈ కార్యక్రమానికి హాజరై అవార్డు జర్నలిస్టును సత్కరించి సన్మానించి జ్ఞాపకను అందజేశారు.

# 8వ దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు



– ఆకట్టుకున్న ప్రజాపిత బ్రహ్మా కుమారీస్ నవ దుర్గామాతల ప్రదర్శన

**అనంతపురం అక్టోబర్ 10 మనం న్యూస్ :** స్థానిక సుభాష్ రోడ్డులో గల శ్రీకృష్ణదేవరాయ భవన్‌ప్రాంగణంలోదేవీ నవరాత్రుల మహోత్సవం లో భాగంగా 8వ రోజు దుర్గాదేవి రూపంలో అమ్మవారు దర్శనమిస్తున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ బ్యాంక్ చైర్మన్ మురళీధర్ అమ్మవారిని దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మురళీధర్ మాట్లాడుతూ.. దేవి నవరాత్రి ఉత్సవాలను అర్బన్ బ్యాంక్ వారు నిర్వహించడం చాలా శుభ పరిణామం.. అందులో భాగంగా తనకు అమ్మవారి దర్శన భాగ్యం కలిగించినందుకు అనంతపురం అర్బన్ బ్యాంక్ పాలకవర్గ సభ్యులకు సిబ్బందికి పేరుపేరు నా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతూ.. 100 సంవత్సరాల చరిత్ర గల ఈ అర్బన్ బ్యాంక్ సేవలు అనంత నగర ప్రజలు విస్తృతంగా వినియోగించు కోవాలని, బడుగు బలహీన వర్గాల బ్యాంకు పేదలకు పాటు గృహ నిర్మాణం కోసం, పెళ్లిళ్ల కోసం, వ్యాపారాల కోసం వారి ఆర్థిక అవసరాలు తీస్తూ.. అర్బన్ బ్యాంక్ అనంత ప్రజలందరికీ తన సేవలను అందించాలని ఆయన తెలిపారు. దేవి శరన్నవరాత్రి మహోత్స వేడుకలలో ఓంశాంతి శారద అక్క నేతృత్వంలో నవదుర్గలసన్నివేశాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకొనితీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు జె .వెంకటాద్రి, గోల్డ్ బాష పాలకవర్గ సభ్యులు రోళ్ల భాస్కర్ మాగిశెట్టి. చంద్రశేఖర్ ,కృష్ణకుమార్, బావిగడ్డి రమణయ్య, సుంకర రమేష్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.



## దసరా నవరాత్రులలో భాగంగా పలు ఆలయాల్లో విభిన్న వేషధారణలతో అమ్మవార్లు



**పామిడి అక్టోబర్ 10 మనంన్యూస్ :** స్థానిక మండల పరిధిలోని అమ్మవార్ల ఆలయాల్లో విభిన్న వేషధారణలతో దర్శనమిచ్చారు అందులో భాగంగా ఒక్కొక్క ఆలయాల్లో ఇలా భోగేశ్వరాలయంలో దుర్గా దేవిగా ప్రసన్న పార్వతి, వాసవి కన్యాకా పరమేశ్వరిఅమ్మవారి ఆలయంలో మహిషా సుర మర్ధనిగా అలంకరణతో తీర్చి దిద్దారు ,బీసీకాలనీలో అంబాబావనినీ దుర్గా దేవిగా అలంకరణచేశారు. దసరా నవరాత్రి ఉత్సవాల్లోభాగంగాపలుఅమ్మవార్ల దేవాల యాల్లో ప్రత్యేకపూజలు, కార్యక్రమాలు జరిగాయి. కుంకుమ అర్చన, స్తోత్ర పారా యణం గావించారు. ఖడ్గ మాలలతో బహుపరక్‌లు చదివారు. భోగేశ్వర స్వామి ఆలయం దుర్గా దేవిగాఅలంకరణచెసినృత్య ప్రదర్శన చేశారు. అంకాళమ్మ గుడిలో, పసుపు కుంకుమలముత్యాలమ్మకు, పూజలు చెసి అన్నదానం గావించారు. అనుంపల్లి ప్రత్యేక పూజలు చెసి పల్లకి సేవ, ప్రకారోత్సవం చేశారు.

# పేద కుటుంబానికి సరుకులు అందజేత

**అనంతపురం, అక్టోబర్ 10 మనం న్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మల మురళి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను ఓ పేద కుటుంబానికి అందించారు. అనంతపురం నగరంలోని ఓ థియేటర్లో పని చేస్తున్న లక్ష్మీ, శ్రీనివాసులు దంపతులకు ఒక బాబు, పాప ఉన్నారు. బాబుకు అనారోగ్యం కారణంగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఈ కుటుంబ పరిస్థితులు నిర్మలమురళి దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో దసరా పండుగను సంతోషంగా చేసుకోవాలని ఉద్దేశంతో వేణుగోపాల్ నగర్ లోని థియేటర్ వద్ద వారికి రూ. 10 వేలు విలువ చేసే రెండు నెలలకు సరిపడా 40 రకాల వస్తువులు డాక్టర్ నిర్మల మురళి అందించారు. ట్రస్ట్ సభ్యులు సౌజన్య, హరినాథ్ రెడ్డి ల పెళ్లిరోజును పురస్కరించుకొని వారి సహకారంతో కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగానిర్మలమురళి మాట్లాడుతూ ఆపదలోనూ, అవసరంలోనూ ఉన్న పేదలకు ప్రతి ఒక్కరు సహాయం చేయాలనికోరారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు మరింత సేవ చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ట్రస్ట్ చేస్తున్న సేవలను గుర్తించి శ్రీ సాయి గణేష్ ఉత్సవ సమితి వారు నిత్యసురభి ట్రస్ట్ కు రెండు ప్యాకెట్ల బియ్యంఅందించారన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఉమా, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.





## మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ చౌదరి పుట్టినరోజు వేడుకలు



**పామిడి అక్టోబర్ 10 మనంన్యూస్ :** స్థానిక మండల పరిధిలోని టీడీపీ నాయకుల ఆద్వర్యంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ చౌదరి పుట్టినరోజు వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు ,పామిడి మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ మాట్లాడుతూ పామిడి మండలంలో 30 సంవత్సరాలనుండి టీడీపీప్రభుత్వంఅధికారంఉన్నాలేకున్నామండలంలోటీడీపీలోఎన్ని ఒడిదుడుకులు ఎదురుకొని గట్టిగా పోరాడి ప్రజలకు న్యాయం చేస్తూ ఇప్పుడు గత జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గుంతకల్ నియోజక వర్గం పామిడి మండలంలో ముఖ్య పాత్ర వహిస్తు ఇప్పటికీ ప్రజలకు న్యాయం చేయాలని పరితపిస్తున్నవ్యకిమాప్రభాకర్‌చౌదరిఅనికొనియాడారు. కార్యక్రమంలో పామిడి మండలటీడీపీఎన్డీఏకూటమినాయకులుకార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మడకశిర ఎక్సైజ్ పోలీసు స్టేషన్‌లో మీకు తెలుసా?



– ఎచ్ఐవి ఎయిడ్స్ నివారణపట్ల అవగాహన – సీఐ ప్రసాద్ రావు

**మడకశిర, అక్టోబర్ 10,మనంన్యూస్:** మడకశిర పట్టణంలోని ఎక్స్ సైజ్ పోలీస్ స్టేషన్ లో గురువారం మీకు తెలుసా? ఎచ్ఐవి, ఎయిడ్స్ నివారణ పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు స్థానిక ప్రోహిబిషన్ అండ్ ఎక్స్ సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి. ప్రసాద్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఫోర్డ్ స్వచ్చంద సేవా సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ అశ్వర్థ నారాయణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ సంస్థ సత్య సాయి జిల్లా , ఫోర్డ్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో మీకు తెలుసా? ఐఇసి క్యాంపెయిన్ నుమడకశిరలో ఎక్సైజ్ పోలీసు సిబ్బందికి హెచ్.ఐ.వి,ఎయిడ్స్ పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా హెచ్.ఐ.వి,ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి, ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి,ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి. హెచ్.ఐ.వి, ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు చికిత్స గూర్చి, హెచ్.ఐ.వి ఎయిడ్స్ ఏక్ట్ 2017,ఎఆర్టీ మందులు, ఏపీఎస్ఎసిఎస్ యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ అవగాహన కల్పిస్తూ సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సీఐ టి.ప్రసాద్ రావు,ఎస్ఐ శంకర్ , ఫోర్డ్ ప్రాజెక్టు మేనేజర్ అశ్వత్థ నారాయణ, ఓఆర్డబ్ల్యూలునాగేశ్వరి,లలిత , పిఇలు, సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రతన్ టాటాకు శ్రద్ధాంజలి

– మడకశిర డ్రైవర్లు యూనియన్

**మడకశిర, అక్టోబర్ 10,మనంన్యూస్:** రతన్ టాటా మరణ వార్త తెలుసుకున్న మడకశిర డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రతన్ టాటా చిత్రపటంనకు పూలమాలలు వేసి డ్రైవర్లు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ భారత దేశంలో ఎందరో నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తూ తన సంస్థ సంపాదనలో దేశ అభివృద్ధికి తన వంతు బాధ్యతగా కృషి చేస్తున్న ఆ మహానుబావుడు రతన్ టాటా ఇకలేరన్న విషయాన్ని యావత్ భారత దేశం నమ్మలేక పోతుందన్నారు. ఏది ఏమైనను ఆ మహానుబావుడు రతన్ టాటా పవిత్రమైన ఆత్మకు శాంతి ప్రసాదించాలనిఆభగవంతుడినివారుప్రార్థించారు. ఈ కార్యక్రమంలో యూని యన్ అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, డ్రైవర్లు, ప్రజలు పాల్గొన్నారు.




# రేషన్ కార్డు లబ్ధిదారులందరికీ కందిపప్పును పంపిణీ చేయాలి

– కౌన్సిలర్ సుభద్ర నాగేంద్ర

**మడకశిర, అక్టోబర్ 10,మనంన్యూస్:** ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారుల ందరికీ విజయదశమి సందర్భంగా బియ్యంతో పాటు కందిపప్పు,చక్కెరను పంపిణీ చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని మడకశిర నగరపంచాయతీ 17వ వార్డు కౌన్సిలర్ సుభద్ర నాగేంద్ర అధికారులను డిమాండ్ చేసారు. గురు వారం ఆమె విలేకరులతో కౌన్సిలర్ మాట్లాడుతూ బహిరంగ మార్కెట్‌లలో నిత్యవసర సరుకులు ధరలు పెరగడంతో సామాన్య మధ్యతరగతి ప్రజలు ఆ ధరను చెల్లించి కందిపప్పు, చక్కెర కొనుగోలు చేసే పరిస్థితుల్లో లేరన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం కేవలం 30 శాతం మాత్రమే కార్డులకు కందిపప్పులు పంపిణీ చేయడంతో మిగిలిన 70శాతం కార్డుల లబ్ది దారుల పరిస్థితి ఏమిటని ఆమె ప్రశ్నిచారు. కావున ప్రభుత్వ ఆదేశాలతో చౌక ధాన్యపు డిపో డీలర్లు దసరా పండుగను దృష్టిలో ఉంచుకొని బియ్యంతో పాటు కందిపప్పు చక్కెర ప్రతి కార్డు లబ్ధిదారులకు పంపిణీ చేయాల్సిందిగా కోరారు. ఇప్పటికే కొంతమంది డీలర్లు వారికి కావాల్సిన కార్డు లబ్ధిదారులకు మాత్రమే కందిపప్పు,చెక్కెర పంపిణీ చేస్తున్నారని మిగిలిన కారు లబ్ధిదారులు అడిగితే స్టాకు తక్కువ వచ్చిందని చెప్తున్నారన్నారని కౌన్సిలర్ తీవ్ర నిరసన వ్యక్తం చేసారు. పండుగ దృష్టిలో పెట్టుకుని సివిల్ సప్లై అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోలేదని ఇప్పటికైనా ప్రభుత్వ ఆదేశాలను దృష్టిలో ఉంచుకొని దసరా పండుగకు ప్రతి రేషన్‌కార్డు లబ్ధిదారునికి చక్కెర, కందిపప్పు పంపిణీ చేయాలన్నారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు కందిపప్పు చెక్కెర పంపిణీ చేయని డీలర్లను విచారించి వెంటనే పంపిణీ చేసే విధంగా అదికారులు చర్యలు తీసుకోవాని ఆమె కోరారు.

